గ్రూప్-1లో 1:100 అసాధ్యం

- నోటిఫికేషన్ల ప్రకారమే పోస్టుల భర్తీ
- 1:50 నిష్పత్తే అమలు: టీజీపీఎస్సీ
- నిరుద్యోగులను పట్టించుకోని వైనం
- కమిషన్‌పై రగులుతున్న నిరుద్యోగులు

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ): నిరుద్యోగుల పోరుబాటతో ఒకవైపు రాష్ట్రం అట్టుడుకుతుంటే.. ప్రభుత్వం తన మంకుపట్టు వీడటం లేదు. నోటిఫికేషన్ల ప్రకారమే గ్రూప్స్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టేందుకు ముందుకు సాగుతున్నది. దీంతో రగిలిపోతున్న నిరుద్యోగులు పోరుబాట వీడటం లేదు. ముందుగా ప్రకటించిన నోటిఫికేషన్ల ప్రకారమే ఉంటుందని టీజీపీఎస్సీ కమిషన్ తేల్చిచెప్పింది. ఈ మేరకు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేస్తున్నది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిని పాటించాలన్న డిమాండ్‌ను నిరుద్యోగులు బలంగా వినిపిస్తున్నారు. టీజీపీఎస్సీ మాత్రం 1:50 నిష్పత్తితోనే మెయిన్స్‌కు ఎంపిక చేస్తామని స్పష్టంచేసింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పిందంటూ ఆగ్రహంతో ఉన్నారు. ఈ అంశంతో పాటు గ్రూపు 2, 3లో అదనపు పోస్టులు కలపాలని డిమాండ్ చేస్తున్నారు. అవేమీ తమకు పట్టవన్నట్టుగా టీజీపీఎస్సీ మాత్రం నోటిఫికేషన్ల ప్రకారంగా చర్యలు కొనసాగిస్తున్నది.

యథావిధిగా గ్రూప్స్ పరీక్షలు

షెడ్యూల్ ప్రకారం గ్రూప్-2 పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లో నిర్వహించడానికి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. ప్రశ్నాపత్రం రూపకల్పన దాదాపు పూర్తి చేసినట్టు సమాచారం. పరీక్ష కేంద్రాలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఈ నెలాఖరు నుంచి హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని నిర్ణయం తీసుకోనున్నారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించనున్నారు. జూన్ 9న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల ఫలితాలు మాత్రం ఇంకా విడుదల చేయలేదు. అయితే మెయిన్స్‌కు 1:50 నిష్పత్తి ప్రకారం ఫలితాల విడుదల చేయడానికి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో కసరత్తు జరుగుతుంది. గ్రూప్-3 పరీక్షలను ముందుగా ప్రకటించిన తేదీల ప్రకారం నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు లేవని టీజీపీఎస్సీ వర్గాలు చెప్తున్నాయి.

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

విద్యార్థి, యువజన నేతలు డిమాండ్

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ): నీట్‌లో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి, యువజన సంఘాల రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. 24 లక్షల మంది నీట్ విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. ప్రధాని చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ ఆధ్వర్యంలో కాచిగూడ నుంచి నారాయణగూడ ఫ్లైఓవర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

మీ ఇష్టమున్నప్పుడు ఆఫీస్‌కు వస్తారా?

11 అవుతున్నా రాకపోవడం ఏంటి? • మళ్లీ రిపీటైతే కఠిన చర్యలు
ఉద్యోగులపై తుమ్మల ఆగ్రహం • అగ్రి కమిషనరేట్ ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్, జూలై 4(నమస్తే తెలంగాణ): 'మీ ఇష్టమున్నప్పుడు ఆఫీస్‌కు వస్తారా? సమయ పాలన పాటించరా? ఉదయం 11 గంటలు అతున్నా ఆఫీసుకు రాకపోవడం ఏమిటి?' అంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అగ్రి కమిషనరేట్ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన కమిషనరేట్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉదయం 10.35కు కమిషనరేట్‌కు వెళ్లిన మంత్రి కార్యాలయం మొత్తం పరిశీలించారు. ఎక్కువ చాంబర్లు ఉద్యోగులు లేక ఖాళీగా కనిపించడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాని ఉద్యోగుల గురించి ఆరా తీశారు. ఆలస్యమైన వారినుంచి వివరణ తీసుకోవాలని, పూర్తి నివేదికను అందించాలని డైరెక్టర్ గోపిని ఆయన ఆదేశించారు. మరోసారి ఈ పరిస్థితి పునరావృతమైతే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం టెస్కాబ్‌ను మంత్రి తుమ్మల సందర్శించారు. అక్కడ నిర్వహించిన ఎన్‌సీడీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మంత్రి తుమ్మలను సన్మానించారు.

డీపీసీ జేడీగా రామ్‌దాన్

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీపీసీ)జాయింట్ డైరెక్టర్‌గా రామ్‌దాన్ నియమితులయ్యారు. ఈ మేరకు వైద్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న ఆయనకు పదోన్నతి లభించింది.

టీజీఎంసీ రిజిస్ట్రార్‌గా లాలయ్య

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) రిజిస్ట్రార్‌గా విశ్రాంత ఐఆర్ఎస్ డాక్టర్ లాలయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. కౌన్సిల్ కార్యవర్గం, వైద్య సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన డీఏవో సీబీఆర్‌టీ

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో) పోస్టుల భర్తీ కోసం జూన్ 30 నుంచి ప్రారంభమైన కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టీ) ఆన్‌లైన్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. త్వరలోనే డీఏవో పరీక్ష ఫలితాలు విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో 53 డీఏవో పోస్టుల భర్తీ కోసం ఆగస్టు 2022లో నోటిఫికేషన్ విడుదల చేశారు.

నల్లమలలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధి

నేడు మంత్రి జూపల్లి నేతృత్వంలో ఎమ్మెల్యేల పర్యటన

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : నల్లమల అటవీ ప్రాంతంలో పర్యాటక ప్రదేశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. నల్లమలను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు నల్లమలలో రెండు రోజుల పర్యటనకు వెళ్లనున్నారు. ఎకో టెంపుల్, రివర్ టూరిజం సమూహాల అభివృద్ధి, వసతుల కల్పనపై అధ్యయనం చేయనున్నారు. మన్ననూర్‌లోని ఈఈసీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ సెంటర్, బయోల్యాబ్, వ్యూ పాయింట్, కదళి వనం పరిశీలన అనంతరం బెహ్రాపూర్ ఆలయాన్ని దర్శించుకుంటారు. శనివారం అక్కమాంబ బిలం, రివర్ బోటింగ్, మద్దిమడుగు, గీసుగండి రివర్ పాయింట్, ప్రతాపరుద్రుని కోటను సందర్శించనున్నారు.

ఎప్‌సెట్‌కు 56,674 మంది స్లాట్ బుక్

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో సీట్ల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ గురువారం మొదలైంది. తొలిరోజు 56,674 మంది విద్యార్థులు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ కన్వీనర్ దేవసేన తెలిపారు. ఈ నెల 6 నుంచి 13 వర కు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, 8 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక, 19వ తేదీలోపు సీట్ల కేటాయింపు ఉంటుందని వెల్లడించారు. వివరాలకు https: //tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

డీఏవో పరీక్షలకు నో డిమాండ్

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డీఏవో) పోస్టుల భర్తీ కోసం జూన్ 30 నుంచి ప్రారంభమైన కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) ఆన్‌లైన్ పరీక్షలు గురువారం ముగిశాయి. ఈ పోస్టులకు అభ్యర్థుల నుంచి డిమాండ్ కనిపించలేదు. పరీక్షలకు 33.72 శాతం అభ్యర్థులు హాజరు కాగా, 66.28 శాతం మంది గైర్హాజరైనట్లు గురువారం టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,06,253 మందికి 35,833 మంది హాజరైనట్లు తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఏఐపీఈఎఫ్ బృందం

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ): ఢిల్లీలో కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను ఆల్ ఇండియా పవర్ ఇంజినీర్స్ ఫెడరేషన్ (ఏఐపీఈఎఫ్) ప్రతినిధి బృందం గురువారం కలిసి వినతిపత్రం అందజేసింది. ఇంధనరంగం, విద్యుత్తు వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా విద్యుత్తు సవరణ బిల్లు ప్రతిపాదనను, ప్రైవేటీకరణ, పట్టణ పంపిణీ ఫ్రాంచైజీ ప్రయోగాన్ని ఉపసంహరించుకోవాలని, బొగ్గును తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాలని రాష్ట్రాల విద్యుత్తు ఉత్పత్తి సంస్థలకు ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఇక్కడ ఫెడరేషన్ చైర్మన్ శైలేంద్ర దూబే, సెక్రటరీ జనరల్ రత్నాకర్‌రావు, చీఫ్ ప్యాట్రన్ పదమ్‌జిత్‌సింగ్ ఉన్నారు.

టీచర్ల బదిలీల నిలుపుదలకు హైకోర్టు నో

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను నిలుపుదల చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. సింగిల్‌జడ్జి జారీ చేసిన ఉత్తర్వుల్లో జోక్యంచేసుకోలేమని స్పష్టం చేసింది. దాని ప్రభావం ఉపాధ్యాయులపై ఉంటుందని అభిప్రాయపడింది.

సుమోటో కేసు మూసేయండి

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 4 (నమస్తే తెలంగాణ): హైకోర్టు సుమోటోగా స్వీకరించిన ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల తన అఫిడవిట్ ద్వారా కోర్టును కోరారు. ఇప్పుడు ఈ విషయం పోలీసు, న్యాయ నిపుణుల్లో చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు పర్యవేక్షణలో కేసు మరింత పకడ్బందీగా సాగే అవకాశాలుంటాయని, అలాంటప్పుడు కేసును మూసేయాలని కోరడంలో అంతర్యమేమిటి? అన్న చర్చ జరుగుతున్నది. ఎస్ఐబీలోని సీసీ కెమెరాలు నిలిపేసి, కంప్యూటర్ హార్డ్‌డిస్కులను ధ్వంసం చేశారనే ఫిర్యాదుపై గత మార్చిలో పంజాగుట్ట ఠాణాలో నమోదైన కేసులో ఫోన్ ట్యాపింగ్ విషయాలు వెలుగులోకి రావడంతో ఈ కేసు సంచలనంగా మారింది. రాజకీయ నాయకులు, వారి కుటుంబీకులు, జర్నలిస్టులు, జడ్జీలు ఇలా చాలామంది ఫోన్లు ట్యాప్ అయ్యాయంటూ పోలీసులు లీక్‌లు ఇచ్చారు. మీడియాలో పలు కథనాలు రావడంతో విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న హైకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు డీజీపీ, హోం సెక్రటరీ, ఇంటెలిజెన్స్ ఏడీజీ (పొలిటికల్), హైదరాబాద్ సీపీకి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు గత నెల 29న హైదరాబాద్ సీపీ బదులిస్తూ.. అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్‌లో అనేక తప్పులు ఉన్నాయి. కేసుకు సంబంధించిన వివరాలను వివరి స్తూ.. అందులో 2029 ఏప్రిల్ 14న కొండాపూర్‌లోని కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్‌కు వెళ్లి సర్వర్లు, హార్డ్ డిస్కులను ఇద్దరు మీడియేటర్ల సమక్షంలో సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. ఇలా హైదరాబాద్ పోలీసులు నాలుగేండ్ల ముందుకు వెళ్లి దర్యాప్తు జరిపినట్టు అందులో పేర్కొనడంపై ఇది క్లరికల్ తప్పిదమా? గుడ్డిగా అఫిడవిట్ తయారుచేశారా? అనేది సందేహంగా మారింది. ఇప్పటికే నాంపల్లి కోర్టులో 243/2024 క్రైమ్ నెంబర్ కేసుకు సంబంధించిన చార్జిషీట్‌ను ఫైల్ చేసినట్టు పేర్కొన్నారు. కాగా ఈ చార్జిషీట్ తప్పుల తడకగా ఉండటంతో దానిని కోర్టు తిప్పి పంపింది. ఇప్పటికే మూడుసార్లు పోలీసులు చార్జిషీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

'మియాపూర్' ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మియాపూర్ లైంగికదాడి ఘటనను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీ రవి గుప్తా నుంచి నివేదిక కోరింది. బాధితురాలికి పరిహారం, ఉచిత వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన ఇద్దరు సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు 26 ఏళ్ల తమ సహోద్యోగికి మత్తు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. నిందితులు సంగారెడ్డి , జనార్దన్‌రెడ్డిని ఇప్పటికే అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

గురుకుల విద్యార్థులు రోబోలా?

- కామన్ టైంటేబుల్‌పై గురుకుల సిబ్బంది నిప్పులు
- చర్చించకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడమేనా..!
- సత్వరమే జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్

హైదరాబాద్, జూలై4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలన్నింటికీ ఒకే విధమైన పనివేళలను ఖరారు చేయడాన్ని ఆయా సొసైటీల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు ముక్తకంఠంతో నిరసిస్తున్నాయి. కామన్ టైం టేబుల్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా అన్ని గురుకులాలకు కామన్ టైంటేబుల్‌ను నిర్ణయిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని సొసైటీలు 8 గంటల నుంచి ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని ఉపాధ్యాయసంఘాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి.

ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల ప్రశ్నలు

- ఉదయం 5గంటలకు గురుకుల విద్యార్థులను నిద్రలేపితే, కాలకృత్యాలు, వ్యాయామం పూర్తి చేసుకుని 7గంటల వరకు బ్రేక్ ఫాస్ట్ రెడీ కావడం చూసేందుకు బాగుంది. 600 మందితో నడుస్తున్న గురుకులాలు 70 శాతం ప్రైవేటు భవనాల్లోనే ఉన్నాయని, బాత్‌రూములు, నీరు, వంట గది తదితర వసతులు విద్యార్థుల సంఖ్యకు సరిపడా లేవని తెలిపారు. క్లాస్ మధ్యలో బ్రేక్ ఫాస్ట్‌కి పంపాల్సి పరిస్థితి నెలకొన్నది.
- ఉ. 8.15 నుంచి 11.15 గంటల మధ్యలో 45 నిమిషాల చొప్పున నాలుగు పీరియడ్స్‌ను విద్యార్థులు వినాల్సి ఉంటుంది. ఒకసారి తరగతి గదిలో కూర్చున్న విద్యార్థి ఏకంగా 3 గంటలు కూర్చోవాలి. ఈ పరిస్థితుల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:25 వరకు 7 పీరియడ్స్ ఉంటే, ఎలా ఒక స్టూడెంట్ భరించగలడు?
- 5, 6, 7 విద్యార్థులకు భోజన సమయం 12.45 గంటల నుంచి 1.30 గంటల వరకు లంచ్ టైమ్. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్లాస్‌లు ప్రారంభమైనప్పటి నుంచి స్కూల్ ముగిసే వరకూ యూరినల్ టైమ్స్‌కి గంటన్నర, మూడున్నర గంటల గ్యాప్‌లో లంచ్, ఆ తర్వాత గంటన్నరకు షార్ట్ బ్రేక్ ఉన్నాయి. గురుకుల విద్యార్థులు రోబోలా?
- సాయంత్రం గేమ్స్ తర్వాత గురుకుల విద్యార్థులకు పర్సనల్ టైమ్ 15 నిమిషాలు కేటాయించారు. 600 మంది విద్యార్థులు ఉన్న గురుకుల పాఠశాలల్లో 15 నిమిషాల్లో ఈ టాస్క్ పూర్తి చేసుకోవడం ఎలా సాధ్యం?
- మార్చిన పనివేళలు గురుకుల సిబ్బంది మానసికస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతాయి, అంతిమంగా అది విద్యార్థులపైనే పడుతుందనే విషయాన్ని ఎలా మరిచిపోయింది..?
- గురుకుల పాఠశాలలో క్వార్టర్స్ లేవు. పిల్లలకే నిద్రపోవడానికి రూములు చాలని దుస్థితి. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, సిబ్బంది గురుకులాల్లోనే ఉండాలనే నిబంధన ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వమే చెప్పాలి..?
- రోడ్డు ప్రయాణం చేయడానికి వీలుగా దాదాపు గురుకుల పాఠశాలలు లేవు. రాత్రివేళలో మహిళా ఉపాధ్యాయులు తమ విధులు నిర్వర్తించడం ఎలా సాధ్యమవుతుంది?
- ఒక జనరల్ స్కూల్ టీచర్ ఒక పూర్తి రోజులో చేస్తున్న పనిని గురుకుల టీచర్‌తో 1/2 రోజులో చేయిస్తున్నారు? ఇంకా ఆ టీచర్ స్టడీ అవర్స్‌ని ఎలా సమర్థవంతంగా నిర్వహిస్తాడు ?

ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

అన్ని గురుకులాలకు కలిపి ఒకే విధమైన పనివేళలను నిర్ణయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్స్ ఇన్‌స్టిట్యూట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిగారియా) అధ్యక్షుడు మామిడి నారాయణ, జనరల్ సెక్రటరీ మధుసూదన్, తెలంగాణ గురుకుల స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభుదాస్, ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షుడు రుషికేష్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం (టీఎస్‌డబ్ల్యూఆర్‌టీఈఏ) అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాకర్, టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావ రవి వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన పనివేళల్లో హేతుబద్ధత , శాస్త్రీయత లేదని, ఎంతమాత్రం ఆమోదయోగ్యనీయంకాదని ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ప్రభుత్వ నిర్ణయం గురుకుల ఉపాధ్యాయులపై దాడిగా అభివర్ణించారు. 33వేల మంది గురుకుల ఉపాధ్యాయుల చేతిలో లక్షల మంది పేద విద్యార్థుల భవితవ్యముందని, తాజా షెడ్యూల్‌ను అమలు చేస్తే అది విద్యార్థులకే తీరని నష్టమని హెచ్చరించారు. వెంటనే పనివేళల షెడ్యూల్‌ను ఉపసంహరించుకోవాలని ఆయా సంఘాలు డిమాండ్ చేశాయి.

సర్వీస్‌రూల్స్‌ను మార్చండి

గురుకులాల్లో సర్వీస్‌రూల్స్ మార్పుపైన దృష్టి పెట్టాలని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ (టీజీపీఏ) అధ్యక్షుడు అజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కో గురుకులానికి సంబంధించి ఒక్కో విధమైన సిబ్బంది సర్వీస్ రూల్స్ ఉన్నాయని గుర్తుచేశారు. రాష్ట్రంలోని 5 గురుకుల సొసైటీల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయులను ఒకే రిక్రూట్‌మెంట్ విధానం ద్వారా భర్తీ అవుతున్నా కూడా ఆ విభిన్నమైన సర్వీస్‌రూల్స్ వల్ల వారు బదిలీలు, ప్రమోషన్లలో తద్వారా జీతభత్యాల్లో తీవ్ర వ్యత్యాసముంటుందని వివరించారు. ప్రస్తుతం బదిలీలు, ప్రమోషన్లు చేపడుతున్న నేపథ్యంలో వెంటనే సర్వీస్‌రూల్స్‌ను కూడా మార్చాలని డిమాండ్ చేశారు.



వరంగల్ జిల్లా
పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
రాధిక - వరంగల్ (3డి తెలుగు)
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
అమృత ఎ/సి - హన్మకొండ
అశోక - హన్మకొండ (3డి)
భవాని 70 ఎ/సి - కాజీపేట్
స్వర్ణ కళామందిర్ - జనగాం
ముకుంద్ - మహబూబాబాద్
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
కాకతీయ ఎ/సి - పరకాల
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
బాలాజీ ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్యకళామందిర్ - నేక్కొండ
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ 70 ఎ/సి - మరిపెడ
సన్‌సినిమా - రాయన్‌కమలాపూర్
తిరుమల ఎ/సి - పాలకుర్తి
భారతీయ - వర్ధన్నపేట్
మహాలక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్

ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
సాయిరామ్ - ఖమ్మం (3డితెలుగు)
తిరుమల - ఖమ్మం (3డి)
మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
వెంకటేశ్వర - పాల్వంచ
ఉదయభాస్కర్ - భద్రాచలం(2డి తెలుగు)
సాయిబాలాజీ - సత్తుపల్లి
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
శాంతి 70 ఎ/సి - మధిర
సీతారామ - మణుగూరు(2డి)
శ్రీదుర్గ కళామందిర్ - బోనకల్
లక్ష్మీ సినీప్లెక్స్ - కల్లూరు

కరీంనగర్ జిల్లా
మమత - కరీంనగర్(3డి)
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తా ఎ2 ఎ/సి - కరీంనగర్
శ్రీరామ ఎ/సి - జగిత్యాల
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల(2డి)
మురళి డీలక్స్ - జమ్మికుంట
సంగీత ఎ/సి - పెద్దపల్లి (3డి)
శివరామకృష్ణ - వేములవాడ
నటరాజ్ - హుజూరాబాద్
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
వెంకటేశ్వర - హుస్నాబాద్
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్
యస్ఆర్ శ్రీనివాస - మంథని

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్ (3డి తెలుగు)
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్(హిందీ)
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
దర్శన్ - కామారెడ్డి (3డి తెలుగు)
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్ (3డితెలుగు)
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
శ్రీరామ - వనపర్తి (3డి)
SVC సినిమాస్ - గద్వాల్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
SVC సినిమాస్ - గద్వాల్(3డి తెలుగు)
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర
వెంకటరమణ - మక్తల్
శ్రీమాధవ్ ఎ/సి- ఐజా
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
వనయాంభ - ముక్తిపాడు
వెంకటేశ్వర స్క్రీన్1 - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్

నల్గొండ జిల్లా
తిరుమల 70 ఎ/సి - నల్గొండ
నటరాజ్ ఎ/సి - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ (3డి)
శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ (3డి తెలుగు)
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
జిహెచ్‌ఆర్ ఎ/సి - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
సవ్య 70 ఎ/సి - సూర్యాపేట్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
విటి రామ్‌రాజ్ - తిరుమలగిరి
లక్ష్మీ ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - మాల్

అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
పద్మావతి ఎ/సి - దామర్లచర్ల
వెంకటరామ - నేరేడ్‌చర్ల
సుజన 70 ఎ/సి - చిట్యాల
సత్యనారాయణ - చండూర్
వెంకటేశ్వర - వలిగొండ
విజయలక్ష్మీ ఎ/సి - నాంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్ (హిందీ)
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల(2డితెలుగు)
నారాయణ -నిర్మల్ (2డి తెలుగు)
తిరుమల ఎ/సి - నిర్మల్
SVC జెమిని - మంచిర్యాల(3డి తెలుగు)
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - భైంసా
ఏషియన్ రామకృష్ణ - బెల్లంపల్లి
శ్రీనివాస ఎ/సి - చెన్నూర్
మహానంద - లక్సెట్టిపేట్
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
రాఘవేంద్ర - జెన్నారం

మెదక్ జిల్లా
సాయిదత్త 70 - మెదక్(3డితెలుగు)
సితార 70 ఎ/సి - సంగారెడ్డి
Fully Renovated
ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్
బాలాజీ 70 ఎ/సి - సిద్దిపేట్
వెంకటేశ్వర - సిద్దిపేట్ (3డి)
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
ఏషియన్ మహేశ్వరి - సదాశివపేట్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
Fully Renovated
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి జిల్లా
తిరుమల - తాండూర్(3డి తెలుగు)
శాంతమహల్ - తాండూర్
శైలజా - వికారాబాద్ (3డి)
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల

రాయచూర్
మీరజ్ - రాయచూర్(హిందీ)
పద్మనాభ ఎ/సి - రాయచూర్
చంద్రహాస్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధనూర్
స్మార్ట్ సినిమాస్ - శ్రీరామ్‌పూర్ జంక్షన్
మల్లికార్జున ఎ/సి - మాన్వి
లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్ - దేశాయ్‌క్యాంప్
లక్ష్మీ 70 ఎ/సి - కర్టగి
శివమాత - తిరువార్
భారత్ ఎ/సి - దేవ్‌దుర్గ్

GLOBAL CINEMAS LLP

తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి :
సింగిల్ స్క్రీన్స్ : 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్ : 295/- 350/-
UNANIMOUS EPIC BLOCKBUSTER



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15

మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,2.30,6.15,9.20,9.30
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
అలంకార్ - లంగర్‌హౌస్
సాయిపూజ ఎ/సి - సూరారం
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్

శివశక్తి 70 ఎ/సి - కాప్రా
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
MRR సాయిరాం - పోచంపల్లి
రాజ్యలక్ష్మీ ఎ/సి - ఉప్పల్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్
రాఘవేంద్ర - బీబీనగర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
వెంకటేశ్వర - గుమ్మడిదల

సెన్సేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ)11.00,2.30,6.30,10.00
రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)

3డి తెలుగు వెర్షన్
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్ తెలుగు 3డి: 11.00,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్

AMB ఎఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11.45,2.50,3.05,3.20,3.25, 6.25, 6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డి) 10.30 (హిందీ 2డి) 12.05, 7.10 (తెలుగు 3D) 11.50,3.40,7.00
AAA ఎఎఎ - అమీర్‌పేట్ 9.45,11.30 12.05,3.00,3.20,3.35,6.307.10,10.15,10.40 (హిందీ 2D) 11.25, 2.55, 6.35,10.05 (తెలుగు 3D) 1.20,6.50,10.20
సినీప్లానెట్ - కొంపల్లి 10.05 10.20,12.10,12.20,3.40,4.10, 7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.50,10.40 (తెలుగు 3D) 10.25
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,11.15,2.00,6.00,6.15 9.00,9.15 (తెలుగు 3D) 6.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.05,10.20,12.10,12.10,3.40 4.10,7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.30,10.40 (తెలుగు 3D) 10.30,10.20PM
ASIAN రాధిక - కాప్రా 10.20,12.15 12.45,3.30,3.40,7.00,7.30,10.30 (తెలుగు 3D) 3.40,7.15,10.45
జెపి - చందానగర్ 10.10,10.20 12.40,1.00,3.35,3.50,4.00,6.50,7.00 7.20,10.10,10.35,10.45(తెలుగు 3D) 1.10,7.35 (హిందీ 2D) 4.10,10.25
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,11.30 2.15,6.15,6.30,9.15,9.30 (తెలుగు 3D) 2.30
cine సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25 10.40,1.00,1.20,1.40,3.50,4.10,4.25 7.00,7.10,7.30,10.25,10.35,10.45 (తెలుగు 3D) 12.50,7.20,10.30
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.15 10.30,12.20,12.30,12.50,3.20 3.30,7.20,7.30,10.30,10.40 (తెలుగు 3D) 12.40,3.50, 7.30,10.20 (హిందీ 2D) 6.50,10.20PM
PRASADS ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ (తెలుగు 3డి) 10.00,10.50,12.25, 4.55,7.15,7.15,10.00,10.30, 10.40 (తెలుగు 2డి) 9.00,9.00, 10.30,12.20,2.05,3.40,3.50, 7.00,10.20 (హిందీ 2డి) 10.25, 1.50,3.40,7.00,10.20PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 3డి) 11.45,3.30,7.15, 11.00 (తెలుగు 2డి) 10.45,2.30,6.15, 10.00 (హిందీ) 4.25,10.30PM
PVR సెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డి) 11.45,3.30,7.15,11.00 (తెలుగు 2డి) 11.00,11.15,2.45,6.00,6.30 9.45,10.15 (హిందీ 2డి) 12.05,7.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డి) 10.00,1.20,3.30,4.15, 7.15,7.25,11.10 (తెలుగు 2డి) 10.00,10.30,1.45,4.45,7.35, 10.40 (హిందీ 2డి) 12.45,11.20
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డి) 10.00,11.00,2.45, 3.50,6.30,7.35,10.15,11.20 (తెలుగు 2డి) 10.00,10.20,10.40, 11.15,12.50,3.00,4.35,6.45, 7.05,10.30,10.50,11.20 (హిందీ) 12.05,7.35 (తమిళ్) 3.50PM
PVR నెక్స్ట్ గలేరియా ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డి) 9.40,10.00,1.10,1.20, 4.05,7.15,7.25,11.00,11.10 (తెలుగు 2డి) 9.20,10.40,1.05, 4.30,7.35,11.20(హిందీ)10.20,12.45
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ (4DX తెలుగు) (తెలుగు 3డి) 11.25,3.10,3.40,6.55, 7.25,10.40 (తెలుగు 2డి) 9.15, 9.45,11.45,1.00,4.45,6.15 6.45,10.00,10.30,11.00 (హిందీ 2డి) 4.05,11.00PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డి) 9.35,1.20,4.15, 7.25,11.10 (తెలుగు 2డి) 10.00, 10.30,1.45,3.30,4.45,7.15, 11.00 (హిందీ 2డి) 12.45,11.20PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.35,11.45,3.35, 4.05,7.00,7.15,10.45,11.00 (తెలుగు 2డి) 10.00,1.45,10.30PM
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (తెలుగు 3డి) 11.00,2.45,6.30,10.15 (తెలుగు 2డి) 9.20,10.15,1.05,4.30, 7.15,11.00 (హిందీ 2డి) 12.45PM
PVR ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.00,1.45,3.20,7.05, 10.50 (తెలుగు 2డి) 9.15,11.00, 1.00,4.20,7.15,10.25,11.00PM
PVR పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డి) 10.00,1.45,4.00,5.30, 9.15 (తెలుగు 2డి) 11.00, 11.45,2.45, 3.30,6.30,7.15,10.15,11.00PM
Cinépolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 9.00,12.25,4.00,7.35,11.10 (తెలుగు 3డి): 9.45,1.55,3.20,6.55, 10.30 (హిందీ 3డి) 10.30,7.40,11.15
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 9.00,12.25 1.20,4.00,7.15,10.10,11.10(తెలుగు 3డి)1.10,3.35,7.10,10.45 (హిందీ 2డి) 10.30,4.15,11.00 (హిందీ 3డి) 6.15
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 9.00 12.25,1.55,4.00,7.35,11.10 (తెలుగు 3డి)10.00,2.15,3.35, 7.10,10.45,(హిందీ 2డి) 9.20, 10.30,12.45,7.20 (హిందీ 3డి) 10.25
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.00 12.25,4.00,7.35,11.10 (తెలుగు 3డి) 10.00,1.25,4.25,7.10, 10.45 (హిందీ 2డి) 4.15,11.00 (హిందీ 3డి) 9.15,10.30,12.40,6.35,10.10
Cinépolis సుధ - శాలిబండ 10.00 2.20,7.20,10.55 (తెలుగు 3డి) 9.00,12.25,4.00,7.35,11.10 (హిందీ 3డి) 9.10,12.35, 4.10, 7.45,11.20 (హిందీ 2డి) 3.45
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ (తెలుగు 3డి) 10.45,1.30,2.30,6.15, 11.00 (తెలుగు 2డి) 11.15, 11.45,3.30,5.00,7.15,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ (తెలుగు 3డి) 10.45,2.30,6.15,9.15, 10.00 (తెలుగు 2డి) 11.15,11.45, 7.30,5.00,7.15,11.00PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ (తెలుగు 3డి)10.45,2.30,6.15, 9.15, 10.00 (తెలుగు 2డి) 11.15,11.45, 3.30,5.00,7.15,11.00PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డి) 10.45,1.15,2.30, 6.15,9.15,10.00 (తెలుగు 2డి) 11.45,3.30,7.15,11.00PM
లక్ష్మీనరసింహా - మియాపూర్ (తెలుగు 3డి) 10.45,1.15,2.30,6.15,9.15, 10.00 (తెలుగు 2డి) 11.45,3.30,7.15,11.00
INOX ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డి) 10.15,10.50,2.30, 3.30,6.15,7.15,10.00,10.40,1 1.00 (తెలుగు 3డి) 12.45, 6.50,(హిందీ 2డి) 11.00,7.00
INOX జి.వి.కె ఎ/సి - మదీనాగూడ (తెలుగు 2డి) 10.00,10.45,11.15, 1.45,2.30,3.00,5.30,6.15,6.45, 9.15,10.00,10.30 (తెలుగు 3డి) 11.35,3.20,7.00,10.50 (హిందీ 2డి) 11.40,5.45,9.30PM
INOX ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ (తెలుగు 2డి) 10.30,2.15,4.35,6.45, 10.30 (తెలుగు 3డి) 3.00 (హిందీ 2డి) 10.45,2.30,6.15,10.00PM
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ (తెలుగు 2డి) 10.15,11.15,2.00,3.00, 5.45,6.45,9.30,10.30(తెలుగు 3డి) 10.45,2.30,6.15,10.00 (హిందీ 2డి) 11.35,6.35,10.10PM
INOX అశోక మాల్ ఎ/సి - వై.జంక్షన్ (తెలుగు 2డి) 10.00,11.25,1.45,2.30, 3.10,5.30,6.15,7.00,9.15,10.00,10.40
AMR ఎఎంఆర్ - హౌలాని (తెలుగు 2డి) 7.15,8.30,10.45,2.15,3.30,5.45, 9.15,10.30 (తెలుగు 3డి) 8.15, 9.15,10.00, 11.45,12.45,1.30,3.15,4.15,5.00 6.45,7.45,8.30,10.15,11.15,11.55 (హిందీ 2డి) 12.00,7.00PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ (తెలుగు 2డి) 8.00,11.30,3.00,6.00, 10.00(తెలుగు 3డి) 10.00, 12.00, 3.30,7.00,9.00,10.30(హిందీ 2డి) 9.00,12.30,4.00,7.30,10.55
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 2డి) 9.00,4.00,10.00,10.55 (తెలుగు 3డి) 11.00,2.30,6.00, 9.30 (హిందీ 2డి) 9.30,7.30 (హిందీ 3డి) 12.15,3.45,7.15,10.45
MOVIETIME స్కై మాల్ ఎ/సి - సనత్‌నగర్ (తెలుగు 2డి) 8.30,3.30,10.30 (తెలుగు 3డి) 9.00,12.30,3.30,4.00 7.30,9.00,10.55(హిందీ 2డి) 12.00,7.00
ASIAN సినీ స్క్వేర్- ఉప్పల్ 10.00,10.10, 12.15,12.30,1.00,3.45,4.20,7.00 7.15,7.30,10.20,10.30 (హిందీ 2డి) 3.40,10.30 (తెలుగు 3D) 12.30,3.30,6.50,10.10
లక్ష్మీకళ - మూసాపేట్ 10.50,11.15, 2.15,2.30,2.45,6.10,6.20,9.40,9.50 10.10 (తెలుగు 3D) 11.00,2.15,6.30
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20 3.50,7.20,10.50,10.10 (తెలుగు 3డి) 1.20,6.50 (హిందీ 3డి) 10.20 (హిందీ 2డి) 10.30,2.45,4.30
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 12.00 3.35,7.15,10.55 (తెలుగు 3D) 11.00,2.50,6.40,10.30
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 9.00 12.00,12.30,3.35,7.15,7.45,10.50 (తెలుగు 3డి) 9.15,7.30,11.05
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 8.50 9.00,10.00,10.15,10.20,10.30, 12.2012.30,1.40,1.45,2.00,3.45, 3.504.00,7.15,7.20,7.30,7.35 10.45,10.50,11.00,11.00

KALKI 2898 AD (U/A) (3D TELUGU)
11:00 AM, 2:30 PM, 6:00 PM, 9:30 PM
(3D HINDI) 11:30 AM, 3:00 PM, 6:30 PM, 10:00 PM
BOOK TICKETS NOW bookmyshow
Khairtabad, Lakdikapul, Hyderabad
*T & C APPLY